క్లుప్తంగా

రేపు విద్యుత్ సరఫరాకు అంతరాయం

బిక్కవోలు: స్థానిక విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని ఊలపల్లి గ్రామంలో బుధవారం ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ఆ శాఖ ఏఈ బుజ్జిదొర తెలిపారు. 11కేవీ లైన్‌లో విద్యుత్ స్తంభాల మార్పు కారణంగా ఈ అంతరాయం కలుగుతుందని తెలిపారు.

ఘనంగా ధ్వజ స్తంభ ప్రతిష్ఠ



ఆలయంలో పూజలు చేస్తున్న దాతలు

బిక్కవోలు: మండలంలోని తొస్సిపూడి గ్రామంలోని శ్రీ వరసిద్ధి వినాయక స్వామి ఆలయం వద్ద నూతనగా ఏర్పాటు చేసిన ధ్వజస్తంభ ప్రతిష్ఠ అంగరంగ వైభవరం నిర్వహించారు. గ్రామానికి చెందిన దాతలు కర్రి విజయభాస్కర్, వరలక్ష్మి దంపతులు, కర్రి సాయిశ్రీనివాస్‌రెడ్డి, పావని దంపతులు ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించారు. అనంతరం భారీ అన్నసమారధన నిర్వహించారు. ఈ కార్యక్రమంలోని మాజీ సర్పంచి తేతలి జగ్గిరెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకుశాఖ ప్రారంభం

అనపర్తి: స్థానిక కెనాల్ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు అనపర్తి బ్రాంచి కార్యాలయాన్ని ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి సోమవారం ప్రారంభించారు. అదేవిధంగా స్థానిక వీర్రాజు మామిడి వద్ద వేంచేసి ఉన్న కుమార సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి ఆలయం వద్ద నూతనంగా నిర్మించిన షెడ్డును ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సబ్బెళ్ల కృష్ణారెడ్డి, జెడ్పీ మాజీ ప్రతిపక్ష నాయకుల సత్తి రామారెడ్డి, పారిశ్రామికవేత్త తేతలి నారాయణరెడ్డి, వ్యాపారవేత్త శ్రీలక్ష్మి పాల్ట్రీ మెడికల్స్ అధినేత నాగిరెడ్డి, సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయ కమిటీ ప్రతినిధులు బులిగంగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పూలంగి సేవలో కల్యాణ వేంకటేశ్వరుడు

బిక్కవోలు: కొంకుదురు బుడితల మామిడి వద్ద వేంచేసి ఉన్న నాంచారమ్మ పద్మావతి సమేత కల్యాణ వేంకటేశ్వర స్వామికి పూలంగి సేవ నిర్వహించారు. ఆదివారం వసంత నవ రాత్రి ఉత్సవాల్లో భాగంగా వివిధ రకాల పుష్పాలతో అర్చకులు రమణశర్మ, ఆధ్వర్యంలో ప్రత్యేక అలంకరించారు. భక్తులు స్వామివారి దర్శించుకున్నారు.

విశ్వేశ్వరునికి ప్రత్యేక పూజలు

ఆరికరేవుల గ్రామంలోని అన్నపూర్ణ సమేత విశ్వేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సోమవారం సినీ నటుడు రామ్‌చరణ్ పుట్టిన రోజు సందర్భంగా ఆయన అభిమానులు ప్రత్యేక పూజలు చేసి అన్నసమారధన చేశారు. ఈ కార్యక్రమంలోని అభిమానులు పాల్గొన్నారు.

స్పందనకు మూడు వినతులు



స్పందనలో తహసీల్దార్ అమ్మాజీకి వినతి పత్రం అందిస్తున్న మాజీ సర్పంచ్ రవిశంకర్

రంగంపేట: స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమంలో మూడు వినతులు అందాయని తహసీల్దార్ వాకాడ అమ్మాజీ తెలిపారు. దొడ్డిగుంట గ్రామానికి చెందిన వెలమర్తి లక్ష్మి తనకు పింఛను రావడంలేదని అర్జీ అందించిందన్నారు. రంగంపేట గ్రామంలో సర్వే నంబరు 219లో 1.08 సెంట్లు భూమి అన్యాక్రాంతమైందని, సదరు భూమిని సర్వే చేసి ఆక్రమణ తొలగించాలని రంగంపేట మాజీ సర్పంచ్ మేడిశెట్టి రవిశంకర్ ఒకటి, ముకుందవరం గ్రామంలో సర్వే నంబర్ 75/2లో భూమి తగాదాలో ఉన్న కారణంగా ఆ భూమిపై పట్టాదారు పాస్‌బుక్ ఎవరి పేరునా ఇవ్వరాదని పేపకాయల సాయిబాబు వినతి అందించారని తెలిపారు.

ఆకట్టుకున్న సీతారాముల చిత్రం



చిత్రకారుడు గోపాలకృష్ణయ్య రూపొందించిన సీతారాముల చిత్రం

బిక్కవోలు: శ్రీరామ నవమిని పురస్కరించుకుని కొమరిపాలెం గ్రామానికి చెందిన ప్రముఖ చిత్రకారుడు రామవరపు గోపాలకృష్ణయ్య సీతారాముల చిత్రాన్ని అందంగా తీర్చిదిద్దారు. కలర్ పెన్సిల్స్‌ని ఉపయోగించి ఈ చిత్రం రూపొందించారు. సీతారాములతో పాటు లక్ష్మణుడు, హనుమంతుడు దర్శనమిస్తున్న ఈ చిత్రం పలువురిని ఆకర్షిస్తోంది.

మహిళల ఆర్థికాభివృద్ధే సీఎం జగన్ లక్ష్యం

- కలెక్టర్ కృతికా శుక్లా, ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి
- రామేశ్వరంలో వైఎస్సార్ ఆసరా నమూనాచెక్కు పంపిణీ



మహిళలకు ఆసరా నమూనా చెక్కు పంపిణీ చేస్తున్న కలెక్టర్ కృతికా శుక్లా, ఎమ్మెల్యే సూర్యనారాయణరెడ్డి

పెదపూడి: రాష్ట్రంలో మహిళలు ఆర్థికంగా ఎదగాలన్నదే సీఎం జగన్ లక్ష్యమని కాకినాడ జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా, ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి అన్నారు. రామేశ్వరం గ్రామంలో సర్పంచి కొటికలపూడి చినబాబు అధ్యక్షతన సోమవారం నిర్వహించిన వైఎస్సార్ ఆసరా మూడో విడత చెక్కుల పంపిణీ కార్యక్రమానికి వారు ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా మండల స్థాయిలో ఏర్పాటు చేసిన ముగ్గుల పోటీలను కలెక్టర్, ఎమ్మెల్యే పరిశీలించి విజేతలకు ప్రథమ, ద్వితీయ బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా మాట్లాడుతూ గ్రామస్తుల అభివృద్ధి కోసం సర్పంచి కొటికలపూడి చినబాబు, ఎమ్మెల్యే సూర్యనారాయణరెడ్డి నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. పెదపూడి మండలంలో 1438 స్వయం శక్తి సంఘాలకు రూ.14.69 కోట్లు విడుదలయ్యాయన్నారు. జిల్లాలో యు.కొత్తపల్లి, తొండంగి, కిర్లంపూడి మండలాల్లో మహిళతో మార్ట్‌లు ఏర్పాటు చేయించామని, అలాగే పెదపూడి మండలంలో ఒక మార్ట్ ఏర్పాటు చేయాలని డీఆర్‌డీఏ పీడీ రమణమ్మకు ఆదేశించారు. కాకినాడ జిల్లా సామర్లకోటలో ప్రారంభించిన వస్త్ర తయారీ యూనిట్‌ను మహిళలు సందర్శించాలన్నారు. ఎమ్మెల్యే సూర్యనారాయణరెడ్డి మాట్లాడుతూ గతంలోను, చరిత్రలో ఎన్నడు అమలు చేయలేని సంక్షేమ పథకాలు ఆదర్శవంతంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అమలు చేస్తున్నారన్నారు. అనంతరం సీఎం జగన్, ఎమ్మెల్యే చిత్రపటాలకు మహిళలు క్షీరాభిషేకం చేవారు. ముందుగా వారు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమం ప్రారంభించారు. జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యేకు సర్పంచి చినబాబు, ఉపాధ్యాయురాలు చాందిని, మహిల సమాఖ్య అధ్యక్షురాలు బి.విజయకుమారి పూలమాలలు మెమోంటో అందించి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో అనపర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ సబ్బెళ్ల కృష్ణారెడ్డి, ఎంపీపీ కేతా తులసి, జెడ్పీటీసీ సభ్యురాలు పేపకాయల వెంకటలక్ష్మి, సర్పంచుల సమాఖ్య అధ్యక్షుడు కోసూరి వాసు, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ గుత్తుల వెంకటరమణ, వైఎస్సార్ క్రాంతి పథం ఏపీఎం చినబాబు తదితరులు పాల్గొన్నారు.

ఆలయ ప్రతిష్ఠాపనకు శ్రీకారం

అనపర్తి: పొలమూరులో పునర్నిర్మించిన రుక్మిణీ సత్యభామ సమేత మదన గోపాలస్వామి ఆలయ విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమాలకు ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి, ఆదిలక్ష్మి దంపతులు సోమవారం శ్రీకారం చుట్టారు. దీనిలో భాగంగా ప్రాంగణంలో పందిరి రాటను ఏర్పాటు చేసి, పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆలయ బ్రహ్మ వాడపల్లి వేణుగోపాలాచార్యులు ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు అంగర వంశీకృష్ణ పర్యవేక్షణలో ఎమ్మెల్యే దంపతులు పూజా క్రతువులు జరిపారు. మే 3వ తేదీన నిర్వహించే ఆలయ ప్రతిష్ఠాపనకు సంబంధించి ఏప్రిల్ 29 నుంచి ఐదు రోజుల పాటు కార్యక్రమాల నిర్వహణకు ఏర్పాట్లు చేస్తున్నట్టు గ్రామాభివృద్ధి కమిటీ చైర్మన్ సత్తి సూరారెడ్డి తెలిపారు. ఇదిలా ఉండగా గ్రామంలోని జెడ్పీ ఉన్నత పాఠశాల సమీపంలో గ్రామానికి చెందిన ద్వారంపూడి నారాయణరెడ్డి, మాణిక్యం దంపతుల సౌజన్యంతో నిర్మించే కళావేదిక, వాకింగ్ ట్రాక్, క్రీడా కోర్టుల నిర్మాణ పనులకు ఎమ్మెల్యే దంపతులు భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమాల్లో జెడ్పీటీసీ సత్తి గీతావరలక్ష్మి వెంకటరెడ్డి, ఎంపీపీ అంసూరి సూర్యనారాయణ, సర్పంచి గుడాల ధనలక్ష్మి వెంకట్రావు, జిల్లా పరిషత్ మాజీ ప్రతిపక్ష నాయకుడు సత్తి రామారెడ్డి, ఎంపీటీసీ సత్తి కనకారెడ్డి, మాజీ సర్పంచి మేడపాటి గంగిరెడ్డి, పారిశ్రామికవేత్త సత్తి శ్రీనివాసరెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ తమలంపూడి వీరయ్యమ్మ ఆదిరెడ్డి, సత్తి భాస్కరరెడ్డి, సొసైటీ అధ్యక్షుడు తాడి సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా విగ్రహ ప్రతిష్ఠ



గోకవరంలోని దాసరివారి రామాలయంలో హోమం నిర్వహిస్తున్న పండితులు

గోకవరం: గ్రామంలోని పలు ఆలయాల్లో సోమవారం దేవతామూర్తుల విగ్రహాలను ప్రతిష్ఠించారు. స్థానిక దాసరి వారి రామాలయంలో విఘ్నేశ్వరుడు, ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠ జరిగింది. వేద పండితుడు ద్విభాష్యం సూర్యవెంకట సుబ్బారావుశర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించారు. స్థానిక రవీంద్రనగర్‌లోని నూతనంగా నిర్మించిన రామాలయంలో గ్రామానికి చెందిన ఆచంట రాజు, విజయలక్ష్మి దంపతుల ప్రత్యేక పూజలు చేసి ఆంజనేయస్వామి విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. జెడ్పీటీసీ దాసరి శ్రీరంగ, సచివాలయా మండల కన్వీనర్ దాసరి రమేష్ దంపతులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. వెదురుపాక రామాలయంలో శ్రీరామనవమి వేడుకలకు పందిరిరాట వేశారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

విద్యార్థులకు అర్థమయ్యేలా బోధించాలి

- ఆర్జేడీ నాగమణి



ముకుందవరం హైస్కూల్ ఉపాధ్యాయులతో సమీక్ష నిర్వహిస్తున్న ఆర్జేడీ నాగమణి

రంగంపేట: విద్యార్థులకు అర్థమయ్యేలా పాఠాలను బోధించాలని విద్యాశాఖ ఆర్జేడీ జి.నాగమణి ఉపాధ్యాయులకు సూచించారు. రంగంపేట మండలం ముకుందవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సోమవారం ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మూడోతరగతి విద్యార్థులతో మాట్లాడి వారి ప్రగతిని గుర్తించారు. ఏడో తరగతి విద్యార్థుల అన్ని సబ్జెక్టులకు సంబంధించిన మార్కులు, క్లాస్ వర్క్స్‌ను పరిశీలించారు. ఎనిమిదో తరగతిలో ట్యాబ్‌లను వినియోగాన్ని పరిశీలించి, విద్యార్థులను అభినందించారు. పదో తరగతి విద్యార్థులనుద్దేశించి ఏప్రిల్ 3వ తేదీనుంచి ప్రారంభమయ్యే పబ్లిక్ పరీక్షలకు ఏవిధంగా సంసిద్ధమవ్వాలో వివరించారు. అనంతరం జరిగిన ఉపాధ్యాయుల సమావేశంలో సబ్జెక్టుల వారీగా ఉపాధ్యాయులతో సమీక్ష నిర్వహించి, అవసరమైన సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో రాజమహేంద్రవరం డివజన్ డీవైఈఓ టి.తిరుమలదాసు, రాజమహేంద్రవరం అర్బన్ డీఐ దిలీప్‌కుమార్, ఎంఈఓ కె.శ్రీనివాసరావు, పాఠశాల ఉపాధ్యాయులు, సీఆర్పీలు పాల్గొన్నారు.

రాష్ట్ర సమగ్రాభివృద్ధికి సీఎం జగన్ చర్యలు

- ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి
- అనపర్తి మహాలక్ష్మిపేటలో గడపగడపకూ మనప్రభుత్వం



మహాలక్ష్మిపేటలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి

అనపర్తి: రాష్ట్రంలో ప్రజలకు పారదర్శకపాలనను అందిస్తూ అన్ని వర్గాల సంక్షేమానికి కృషి చేస్తున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్ర సమగ్రామభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపడుతున్నారని ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి అన్నారు. సోమవారం స్థానిక గ్రామ సచివాలయం -5 పరిధిలోని మహాలక్ష్మిపేటలో గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఎమ్మెల్యే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో అర్హులైన ప్రతి ఇంటికీ లబ్ధి చూకూరుతుందన్నారు. వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చిన ఈ 45 నెలల కాలంలో రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేసిందని, ప్రజా సంక్షేమానికి పెద్దపీట వస్తున్న సీఎం జగనన్నకు మద్దతును అందించాలని కోరారు. అర్హత కలిగి సంక్షేమ పథకాలు అందండంలో జాప్యం జరిగితే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. అదేవిధంగా ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా కుటుంబాలకు చేకూరిన ప్రయోజనాన్ని వివరించి దీనికి సంబంధించిన కరపత్రాలను ప్రజలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకుడు నేషనల్ వెంకటరెడ్డి, ఏఎంసీ చైర్మన్ సబ్బెళ్ల కృష్ణారెడ్డి, పార్టీ మండల కన్వీనర్ సత్తి రామకృష్ణారెడ్డి, గ్రామ కమిటీ కన్వీనర్ నల్లమిల్లి మురళీమోహన బాలకృష్ణారెడ్డి, వార్డు సభ్యులు అరిగట్ల దుర్గాప్రసాద్, వాసంశెట్టి కోటేశ్వరరావు, పార్టీ నాయకులు లంకలపల్లి త్రిమూర్తులు, చిట్టూరి పుండరీవాసు, సమ్మంగి శ్రీనివాసరావు, ఎం.శ్రీను, సచివాల కన్వీనర్ చింతపల్లి పద్మ, తదితరులు పాల్గొన్నారు.

తొర్రేడులో పశువైద్య శిబిరం



వైద్యసేవలందిస్తున్న డాక్టర్ జ్యోత్స్న

రాజమహేంద్రవరం రూరల్: ఆచార్య ఎన్‌జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం రాజమహేంద్రవరం వ్యవసాయ కళాశాల ఎన్ఎస్ఎస్ సేవాశిబిరంలో భాగంగా తొర్రేడు పశువైద్యశాలలో సోమవారం పశువైద్యశిబిరం నిర్వహించారు. దీనిని వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ చరణ్ శ్యామ్‌రాజ్ నాయక్ ప్రారంభించారు. డాక్టర్ జ్యోత్స్న, వీఎల్‌వో వీర్రాజు ఆవులకు, గేదెలకు, కుక్కలకు, కోళ్లకు సేవలందించారు. శిబిరం నిర్వహణకు అవసరమైన మందులు, ఇంజెక్షన్లు, మినరల్ మిక్చర్‌ను ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ ఎస్.హైమజ్యోతి, డాక్టర్ కె.రవికుమార్ ఉచితంగా అందించారు. కార్యక్రమంలో సొసైటీ చైర్‌పర్సన్ చిట్టూరి వెంకటరావు, సభ్యుడు దండమూడి అర్జునరావు, సీఈవో కేవీవీ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు సాయం



కూనవరంలో నిత్యావసరాలు అందిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

సీతానగరం: జక్కంపూడి రామ్మోహన్‌రావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండలంలోని పలు కుటుంబాలకు సోమవారం వైఎస్సార్ సీపీ నాయకులు నిత్యావసరాలు అందజేశారు. రఘుదేవపురంలో ఆరు, రాపాకలో ఆరు, కూనవరంలో రెండు, చినకొండేపూడిలో నాలుగు, సింగవరంలో ఏడు, పురుషోత్తపట్నంలో నాలుగు, వంగలపూడిలో రెండు కుటుంబాలకు జక్కంపూడి రామ్మోహనరావు ఫౌండేషన్ వారి అక్షయ సంజీవిని కార్యక్రమంలో భాగంగా బియ్యం, రూ. రెండు వేలు విలువైన నిత్యావసరాల కిట్లను అందించారు. కార్యక్రమంలో చల్లమళ్ల సుజీరాజు, సుంకర నరసింహం, సర్పంచ్ శ్రీనివాస్, మట్ట శ్రీను, చిర్ల పోశియ్య, పీహెచ్‌సీ డాక్టర్ ఎస్.రాజు, హెల్త్ అసిస్టెంట్ సుంకర నగేష్‌బాబు, ఫౌండేషన్ కోఆర్డినేటర్ ఝాన్సీ పాల్గొన్నారు.

13 మంది గైర్హాజరు

రంగంపేట: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న ఇంటర్మీడియెట్ పరీక్షల్లో సోమవారం ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు ఫిజిక్స్ పేపర్-2, ఎకనామిక్స్ పేపర్-2, పరీక్షలు నిర్వహించారు. ఈ పరీక్షకు ప్రభుత్వ జూనియర్ కళాశాల పరీక్షా కేంద్రంలో 217 మంది హాజరు కావాల్సి ఉండగా 209 మంది, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పరీక్ష కేంద్రంలో 232 మంది హాజరు కావాల్సి ఉండగా 227 మంది హాజరయ్యారని మొత్తం 13 మంది పరీక్షకు గైర్హజరు అయ్యారని పరీక్షా కేంద్రం చీఫ్ సూపరింటిండెంట్ కెవి రామకష్ణ, సీహెచ్ఏ శిరీష తెలిపారు.

ప్రజల చెంతకే వైద్య సేవలు

- ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి
- 104 సంచార వాహనాల ప్రారంభం



104 సంచార వైద్య వాహనాలను జెండా ఊపి ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి

అనపర్తి: ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిండమే లక్ష్యంగా ప్రభుత్వం ఫ్యామిలీ ఫిజీషియన్(ఫ్యామిలీ డాక్టర్) విధానాన్ని తీసుకువచ్చి సచివాలయ స్థాయిలో ప్రజలకు వైద్య సేవలు మరింత చేరువ చేసిందని ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి అన్నారు. సోమవారం స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నియోజకవర్గ పరిధిలోని అనపర్తి, బిక్కవోలు, రంగంపేట మండలాలకు ప్రభుత్వం నూతనంగా మంజూరు చేసిన మూడు 104 సంచార వాహనాలను ఎమ్మెల్యే జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద, మధ్య తరగతి ప్రజలకు ఎటువంటి అనారోగ్య సమస్య వచ్చినా మెరుగైన వైద్య సేవలు అందించేలా ప్రభుత్వం బాధ్యతగా తీసుకుందని అన్నారు. పల్లె ప్రజలకు సకాలంలో వైద్య సేవలు అందించేందుకు, ఆరోగ్యశ్రీ సేవలను ప్రజలకు మరింత చేరువ చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని తెలిపారు. ఫ్యామిలీ డాక్టర్ విధానంలో ఆయా మండలాల పరిధిలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేసే నిపుణులైన వైద్యులు 104 సంచార వాహనంతో పాటుగా గ్రామాలకు వచ్చి వైద్య సేవలు అందిస్తారని తెలిపారు. రోగికి మరింత మెరుగైన వైద్యం అవసరమైతే సంబంధిత ఆసుపత్రుల్లో చేర్చేందుకు ఆరోగ్య సిబ్బందికి తగిన సూచనలు చేస్తారని ఎమ్మెల్యే చెప్పారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సత్తి గీతావరలక్ష్మి వెంకటరెడ్డి, ఎంపీపీ అంసూరి సూర్యనారాయణ, సర్పంచ్ వారా కుమారి, ఏఎంసీ చైర్మన్ సబ్బెళ్ల కృష్ణారెడ్డి, రాష్ట్ర భట్రాజుల కార్పొరేషన్ డైరెక్టర్ షణ్ముఖి చిట్రిరాజు, వైస్ ఎంపీపీలు పులగం బుల్లిరెడ్డి, కర్రి దాసు, ఉపసర్పంచి చిర్ల వీర్రాఘవరెడ్డి, పార్టీ జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షుడు ఎస్ఎస్, పార్టీ గ్రామ కమిటీ కన్వీనర్ ఎన్.మురళీమోహన బాలకృష్ణారెడ్డి, డిప్యూటీ డీఎంహెచ్ఓ డి.వరలక్ష్మి, కుతుకులూరు, రామవరం, రంగంపేట, బిక్కవోలు పీహెచ్‌సీ వైద్యాధికారులు డాక్టర్ చాందినీకుమార్, డాక్టర్ సుకన్య, డాక్టర్ లావణ్య, డాక్టర్ రాజీవ్, తదితరులు పాల్గొన్నారు.

రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా రామారెడ్డి



రెడ్డి సంక్షేమ సంఘం సభ్యులు

బిక్కవోలు: కొంకుదురులో గ్రామానికి రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా సినీ నిర్మాత కొవ్వూరి రామారెడ్డి(88)ఎంపికైనట్టు కోస్తా జిల్లాల అధ్యక్షుడు కర్రి తినాథ్‌రెడ్డి తెలిపారు. సోమవారం కొంకుదురులో జరిగిన ఈ సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. కార్యదర్శిగా తాగి వీర్రెడ్డి ఎంపిక చేసిన కార్యవర్గానికి తొరలోనే ప్రమాణస్వీకారం చేయిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలోని జిల్లా అధ్యక్షులు ఎస్‌వీ కృష్ణారెడ్డి, జిల్లా యువసేన అధ్యక్షుడు తాడి చంద్రశేఖర్‌రెడ్డి, మేడపాటి కృష్ణారెడ్డి, కర్రి బుచ్చిరెడ్డి, చిన్నం శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

పరీక్ష సామగ్రి అందజేత

బిక్కవోలు: మెళ్లూరులో ఉన్నత పాఠశాల విద్యార్థులకు పెన్నులు, పెన్సిళ్లు, ఎగ్జామ్ ప్యాడ్స్, స్కేళ్ల వంటి పరీక్ష సామాగ్రిని పాఠశాల హెచ్‌ఎం బీవీఎల్ఎన్ మూర్తి అందజేశారు. ఆ సామగ్రిని దాతలు సహకారంతో అందించినట్టు ఆయన తెలిపారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్న స్థాయికి చేరుకోవాలని కాంక్షించారు.

వేడుకగా నిత్యమాస కల్యాణం

అనపర్తి: పొలమూరులో వేంచేసి ఉన్న రుక్మిణీ సత్యభామ సమేత మదనగోపాల స్వామివారి నిత్యమాస కల్యాణం సోమవారం వేడుకగా నిర్వహించారు. రోహిణీ నక్షత్రం రోజున ప్రతి నెలా స్వామి వారి నిత్యమాస కల్యాణాన్ని జరిపిస్తున్నారు. వేద పండితులు వాడపల్లి వేణుగోపాలాచార్యులు, ఆలయ అర్చకులు వంశీకృష్ణల ఆధ్వర్యంలో వైఖానస ఆగమ విధానంలో స్వామి అమ్మవార్ల శాంతి కల్యాణాన్ని జరిపించారు.

విద్యుత్‌ను పునరుద్ధరించాలి

సీతానగరం: రఘుదేవపురం శ్మశాన వాటిక వద్ద విద్యుత్ స్తంభం విరిగిపోవడంతో పొలాలకు సాగు నీరు నిలిచిపోయింది. ఈ మేరకు సోమవారం స్థానిక తహసీల్దార్ ఎస్.సత్యనారాయణ రాజుకు స్పందన కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు వలవల వెంకట్రాజు (తోటలో రాజు) వినతిపత్రం అందించారు. ఆ విద్యుత్ స్తంభాన్ని తక్షణమే ఏర్పాటు చేసి, విద్యుత్‌ను పునరుద్ధరించాలని కోరారు. పదిహేను రోజుల క్రితం చెట్టు కొమ్మ పడడంతో స్తంభం విరిగిపోయిందన్నారు.

58 మద్యం బాటిళ్లు స్వాధీనం

గోకవరం: మండలంలోని రంపయర్రంపాలెం గ్రామంలో అక్రమంగా మద్యం విక్రయిస్తున్న వ్యక్తిని సోమవారం గోకవరం పోలీసులు అరెస్టు చేశారు. ఎస్సై యువి శివనాగబాబు తెలిపిన వివరాల ప్రకారం తమకు అందిన సమాచారం మేరకు గ్రామంలో అక్రమంగా మద్యం విక్రయిస్తున్న పాన్ షాపుపై దాడి చేసి రూ.9850 విలువ చేసే 58 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. పాన్ షాపు నిర్వహిస్తున్న నారాయణను అరెస్టు చేశారు. నిందితుడిపై కేసు నమోదు చేసి రిమాండ్ నిమిత్తం రాజమహేంద్రవరం తరలించారు.

పలువురికి ఎమ్మెల్యే రాజా పరామర్శ



రాజమహేంద్రవరంలో చికిత్సపొందుతున్న అవినాష్‌ను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే జక్కంపూడి రాజా

మధురపూడి: కోరుకొండ మండలానికి చెందిన పలువురిని సోమవారం ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షులు జక్కంపూడి రాజా పరామర్శించారు. రోడ్డు ప్రమాదంలో గాయపడి రాజమహేంద్రవరంలోని ప్రైవేటు హాస్పటల్‌లో చికిత్స పొందుతున్న బూరుగుపూడి వాసి బూరుగు అవినాష్‌ను సోమవారం పరామర్శించారు. బుచ్చెంపేటకు చెందిన జొన్నకూటి నాగమణి ఇటీవల మృతిచెందారు. ఈ నేపథ్యంలో ఆ కుటుంబసభ్యులతో రాజా మాట్లాడారు. నిడిగట్ల గ్రామానికి చెందిన లొల్ల బూరయ్య రాజమహేంద్రవరం ప్రైవేటు హాస్పటల్‌లో చికిత్స పొంది ఇంటికొచ్చారు. ఆయన్ను, అదే గ్రామంలోని ఫిషర్‌మేన్ సొసైటీ అధ్యక్షుడు గొంతి లక్ష్మణ్, కందికట్ల నాగచంటి కుటుంబాలను పరామర్శించారు. నర్సాపురంలో బాధిత కుటుంబాలను కలిశారు. ఆయన వెంట చొంగా శివయ్య, కంటే వినయ్‌తేజ, ఇండిగమెల్లి సత్యనారాయణ, మద్దాల చంటిబాబు, యడ్ల గంగా సురేష్ ఉన్నారు.

తాడి రజనీరెడ్డికి సత్కారం



రజనీరెడ్డిని సత్కరిస్తున్న దృశ్యం

మధురపూడి: అన్నవరం దేవస్థానం ట్రస్టు బోర్డు సభ్యురాలు తాడి రజనీరెడ్డిని సోమవారం దేవస్థానంలో ఘనంగా సత్కరించారు. కోరుకొండకు చెందిన ఆమె ఆ దేవస్థానం సభ్యురాలిగా ఎంపికైన విషయం తెలిసిందే. ఈ మేరకు సోమవారం అన్నవరంలో పరిచయ కార్యక్రమం జరిగింది. కోరుకొండ జెడ్పీటీసీ కర్రి నాగేశ్వరరావు, రాజానగరం ఏఎంసీ నక్కా రాంబాబు, సీతానగరం ఎంపీపీ గుర్రాల జోత్స్న, వైఎస్సార్ సీపీ యువజన విభాగం రాష్ట్ర నాయకులు తాడి హరిశ్చంద్ర ప్రసాద్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ సలహామండలి జిల్లా చైర్మన్ అడబాల చినబాబు, వైఎస్సార్ సీపీ కోరుకొండ మండల కన్వీనర్ గణేశుల పోసి తదితరులు పాల్గొన్నారు.

లాభాల బాటలో శ్రీరంగపట్నం సొసైటీ



శ్రీరంగపట్నంలో మాట్లాడుతున్న చైర్ పర్సన్ శ్రీనివాసరావు

మధురపూడి: కోరుకొండ మండలం శ్రీరంగపట్నం పీఏసీఎస్‌ను లాభాల బాటలోకి తీసుకెళ్తున్నట్టు, దానిలో భాగంగానే టర్నోవర్ రూ.పదికోట్లకి చేరిందని సొసైటీ చైర్‌పర్సన్ బుద్ధా శ్రీనివాసరావు తెలిపారు. ఆయన అధ్యక్షతన సోమవారం సొసైటీ విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత సంవత్సరం జులై 21వతేదీని త్రిమెన్ కమిటీ ఏర్పడిందని, అప్పటి నుంచి రైతాంగానికి సేవలందిస్తున్నట్టు తెలిపారు. కొన్నేళ్లుగా సీఈఓగా బాధ్యతలు నిర్వహిస్తున్న మల్లిరెడ్డి శ్రీనివాసరావు సంఘంలో అవినీతికి పాల్పడుతూ పాలక మండలికి సహకరించకపోవడంతో ఈ సంవత్సరం ఫిబ్రవరి 13న సస్పెండ్ చేశామన్నారు. ఆయన స్థానంలో ఇన్‌చార్జి సీఈఓగా కళ్ల వెంకట నాగ గణపతిస్వామిని నియమించామన్నారు. సంఘంలో 2,620 మంది ఏ క్లాస్ సభ్యులు, వారి షేర్ ధనం రూ.1,37,814 ఉన్నట్టు తెలిపారు.

త్వరలో సభ్యులకు డివిడెంట్లు

కోరుకొండ పీఏసీఎస్ సమావేశం సోమవారం చైర్‌పర్సన్ మారిశెట్టి తేజోనాయుడు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సొసైటీ సభ్యులకు త్వరలో డివిడెంట్లు అందించనున్నట్టు తెలిపారు. ఆ సొసైటీ పరిధిలో 10 గ్రామాలకు చెందిన 3,200 మంది సభ్యులున్నారని, సంస్థ రూ.50 కోట్ల టర్నోవర్ సాధించాలన్న లక్ష్యంతో పనిచేస్తున్నట్టు తెలిపారు. శ్రీరంగపట్నం సొసైటీ పర్సన్ తనకాల ప్రసాద్, కోరుకొండ సొసైటీ సీఈఓలు జి.సుధాకర్ వర్మ, శ్రీరంగపట్నం సీఈఓ కాళ్ల వెంకట నాగగణపతి స్వామి, వైఎస్సార్ సీపీ నాయకులు సూరిశెట్టి అప్పలస్వామి, కొయిడాల నానాజీ, దాడి రాంబాబు, సూర్యనారాయణ పాల్గొన్నారు.

బాల్య వివాహాలు నేరం

రాజానగరం: బాల్య వివాహాలను పోత్సహించినా, సహకరించినా నిషేధం చట్టం 2006 ప్రకారం సంబంధిత వ్యక్తులకు రూ.లక్ష జరిమానా, రెండేళ్ల జైలుశిక్ష పడుతుందని జిల్లా చైల్డ్ లైన్ 1098 కో ఆర్డినేటర్ బి. శ్రీనివాసరావు అన్నారు. సంపత్‌నగరం జెడ్పీ ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం రమేష్ అధ్యక్షతన 'సమస్య మీది పరిష్కారం మాది' పేరుతో సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలలతో పనులు చేయించడం కూడా నేరమేనన్నారు. ఎక్కడైనా బాల్య వివాహాలు జరుగుతుంటే తమకు తెలియజేయాలన్నారు. సర్పంచ్ పి.రామకృష్ణ, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ శాంతకుమారి, డి.వెంకటలక్ష్మి, మహిళ కార్యదర్శి ఎన్‌వీ లక్ష్మి, సీహెచ్‌ఓ అన్నామణి, ఆర్.రవికుమార్ పాల్గొన్నారు.